పత్రికాప్రకటన                                                                                    కాకినాడ, 16.2.2019

జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 20 నుండి వెబ్‌కాస్టింగ్ ట్రయిల్ రన్ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

శనివారం రాత్రి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పాల్గొని, ఓటరు జాబితాల స్వచ్ఛీకరణ, ఈవియంల ఫస్ట్ లెవెల్ చెకింగ్, మాక్‌పోల్‌ల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల కల్పన, జిల్లా ఎన్నికల ప్రణాళిక, సిక్యూరిటీ, కమ్యూనికేషన్ ప్రణాళికల రూపకల్పన, ఎన్నికల యంత్రాంగానికి శిక్షణా కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పుల ప్రతిపాదనల సమర్పణ తదితర అంశాలపై జిల్లా కార్యచరణనను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్, మాక్ పోల్ కార్యక్రమాలు, ట్రనర్ల శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయని, ఇప్పటి వరకూ 307 పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల అవగాహన, చైతన్యం కొరకు స్వీప్ కార్యక్రమాలు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలోని 4500 పైబడి పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకు నిర్ధేశించిన కనీస సౌకర్యాలు కల్పించామని, ఫోటోలతో సహా వీటి పై నివేదికను ఆన్‌లైన్‌లో సమర్పిస్తున్నామన్ారు. 3700 పోలింగ్ కేంద్రాల మాప్‌లను అప్‌డేట్ చేయడం పూర్తయిందన్నారు. జిల్లాలో ఇంకా 11 తహశిల్దారులు, ముగ్గురు రిటర్నింగ్ అధికారులు విధులలో జాయిన్ కావలసి ఉందన్నారు. 236 పోలింగ్ కేంద్రాలు షాడో జోన్‌లో నెట్ కనెక్టీవికీ పరిధిలో లేవని, వీటిని ఎపి ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేసేందుకు చర్యలు గైకొంటున్నామన్నారు. జిల్లాలోని నెట్ కనెక్టీవిటీ ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 20 నుండి వెబ్‌కాస్టింగ్ ట్రయిల్ రన్ నిర్వహించనున్నామని తెలిపారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో మరో విడత క్షేత్ర పరిశీలన, పొలిటికల్ పార్టీలతో సమావేశాల అనంతరం పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పుకు ప్రతిపాదనలు మంగళవారం లోపు సమర్పిస్తామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్‌ఓ ఎం.వి.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)